విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103241 మార్చి 23 వ తేదీ 1936 సోమవారము అర్థ సం॥ చందా రూ ౩

తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్.

సంపుటము ౧౦ శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ ఫాల్గుణ బ॥ ౧౫ సోమవారము. ౧౯ అర్దిబహస్తు ౧౩౪౫ ఫ. సంచిక ౨౭

రవీంద్రనాథ ఠాకూరుగారు

శాంతినికేతన ప్రతిష్ఠాపనాచార్యులు

శాంతినికేతనములో కొంతకాలము ఉండి వచ్చిన కంఠ.శ్రీ సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు:-

జగత్ప్రఖ్యాతిగాంచిన రవీంద్రనాథుడు పూర్వమునుండియు పెద్దజమీందారులు, రాజషాహీజిల్లా పిరిజమీందారీలోనిది. మహోన్నతనగరపట్టణమగు కలకత్తా బెంగాలుదేశమునకు ముఖ్యపట్టణమగుటచే, బెంగాలునందుగల గొప్ప జమీందారులందరు తమతమ స్వస్థానములవిడిచి, కలకత్తాచేరుకొనిరి. అటులనే మన రవీంద్రనాథ ఠాకూరుగారి కుటుంబముకూడ వారి తండ్రితాతల కాలముననే చేరుకొనెను. వీరివంశము చాలపెద్దది. ఈకుటుంబములో నిరాఘ బాలమంది విద్యాగురుగలవారై తెలియుచుండిరి. వీరితండ్రి గొప్పవేదాంతి. వారికాలమున నెలమోరములుగాక, మహర్షిగారని పేరున్నతని అనేకగ్రంథములకొన్ని పద్యములు [illegible]. కాలినడకను దేశాటనచేసి గొప్పగొప్పపట్టణములను, మహాపురుషులను దర్శించి మహత్తరమగు జ్ఞానమును సంపాదించి బ్రహ్మసమాజపు రాజాలకే స్నేహపాత్రులైరి. కడమ కలకత్తాకు [illegible] మైళ్లదూరమునగల బోల్పూరు గ్రామమునకు మరల రెండుమైళ్లదూరమున విశాలమగునట్టి వివిధములగు వృక్షములతో నెలయుచున్నట్టి ఆహ్లాదకరము పవిత్రప్రదేశమున తనకుటీరము నేర్పరచుకొని నిష్ఠ ప్రారంభించెను. వీరట్టి తపోనిష్ఠయందు అనేకపక్షులు వారిశరీరముమీద వ్రాలుచుండినను, పాములదేహములు [illegible] మున ప్రాకుచున్నను తమ యోగనిష్ఠను విడువకయే ఉన్నవారై ఈశ్వరానుగ్రహము గోలుచుండెడివారు. అట్టిమహోన్నతమగు నిష్ఠాపరత్వముచే అనేకమందిని ఆకర్షించి తమశిష్యులుగ మార్చుకొని ఆయాశ్రమము రాజర్షి దేవేంద్రనాథ ఠాకూరుగారి కాలమున గడచి అభివృద్ధినంది దివ్యతేజము కలదైపోయెను.

అట్టి ఆధునికయోగనిష్ఠాపరుడగు రాజర్షి దేవేంద్రనాథ ఠాకూరుగారి పుత్రుడే మన రవీంద్రనాథ ఠాకూరుగారు. వీరితండ్రిగారు కడు ముసలివారైనప్పుడే పరలోకప్రాప్తి నొందిరి. అట్టి కళాయందు హయాయివిద్యాలయమునకు వెళ్ళి [illegible] యుండుటచే వీరిని ఇహపరస్నేహ [illegible] అవ్వగారు ఇంటివద్దనే అవగా [illegible] గల దేవేంద్రనాథగారి వీరిలోవున్న తమగృహమున విద్యనభ్యసించునటుల యేర్పాటులజేసిరి. అవ్వగారేచటనున్న అనటనేడుండెడి. మనరవీంద్రనాథఠాకూరుగారిని అవ్వగారు తమతోబాటు కలకత్తా కాళీమందిరమునకును, తదితర మందిరములకును దర్శనార్థులకై వెళ్లుసమయమున వెంటగొంపోవుచుండెడివారు. "మొగ్గపుట్టగనేపరిమళించును" అనునటుల వీరి బాల్యావస్థయందుగల అమితశక్తికి అవ్వగారే విస్మయమంది, సంతోషముపట్టలేక చంకనిడుకొని, ముద్దులిడి, కలసినవారికిందుచ్చుచుండెడివారు. అప్పటికేవారికి విద్యనభ్యసించు ఘనవిధానము తెలిసినదాయెను. వృద్ధాగా దేహమునందుగల మహత్తరమగు శక్తిని పరీక్షలకై వినియోగపరచి, అసలు గ్రహింపవలసిన జ్ఞానమును గ్రహింపలేక, డిగ్రీలకైమాత్రము వేదనపడిదేహారోగ్యమును నాశనము చేసుకొనుట కిష్టములేకయు, తమయిష్టమువచ్చినట్లు చదువుటకు వీలుకలుగజేసుకొనియు, స్వేచ్ఛానుసారము గ్రంథములను సంపాదించి గ్రహించుటకు వీలుకలుగజేసుకొనియు, లోకసేవకై పాటుపడసెంచియు, పదహారు, పదిహేడు సంవత్సరములవయస్సువచ్చునప్పటికే తమమాతృభాషయగు బెంగాలీభాషలో విపరీతగంభీర భావాభిప్రాయములతో పద్యరచనజేసి కలకత్తాయందొక పెద్దసభలో చదువగా కొంతమంది ఆగూఢాభిప్రాయముల మహత్తు గ్రహింపలేక హేళనచేసి వారిని నిరుత్సాహపరచిరి, కాని ఇన్ని నిరుత్సాహములను ఘనవుత్సాహములుగ మార్చుకొని తమభావకృషిచే పాటుపడుచుండిరి. అట్టిసమయమున ఇంగ్లాండుదేశమునకు వకీలుపరీక్షకై వారుపోగలందులకు తమగృహమున ఉత్సాహపరుప, అటులనే వీరు ఇంగ్లాండునకుపోయి వకీలుపరీక్ష కృషికి బదులు తమ స్వేచ్ఛానుసారముగ వేదాంతచర్చనే అభివృద్ధిచేసుకొనిరి. అదియునుగాక మనహిందూదేశమునగల వేదసారములను, అదే వృక్షవేదాంతసారములను తరచి,తరచి నిజమునకు ఖచ్చితమగునట్టి మన వేదములభావములనెల్ల స్ఫురణకు తెచ్చుకొనుచు, అచటి వేత్తలను తమ వేదాంత వాక్సుధారసములచే ఆనందింపజేయుచు, అమితానంద భరితులగుచుమరల హిందూదేశాభిముఖులై కలకత్తాచేరుకొనిరి.

నాలుగుగోడలమధ్య ద్వారములబంధించి గాయత్రీ నేజుపమా ధరించుచూ, జ్ఞాననేత్రమగు తమత్రినేత్రముతో ఆకాశమునకు భూమికిని నిండిన, ఆ అదిశక్తియొక్క దివ్యస్వరూపమును దర్శించి ముక్తిగాంచురీతిని కళలగనుటయు [illegible] ఆకలలను నిజమగుఫలముల తమశక్తిమంచవలేక చూచుకొనుచు, యొట్టకేలకు తమగద్యపద్యరచనలనే తమ్మప్రాముఖ్యముగ జేసుకొనిరి. ఎన్ని యోనిరుత్సాహముల పొందుచున్నను తమశాంతమును పెంపొందజేసుకొన నిశ్చయించుకొని నవారై నిర్జనారణ్యమునందొలు తమతండ్రిగారేర్పరచిన ఆయాశ్రమమునే తమనివాసముగ నేర్పరచుకొని, తమజ్ఞానమును నానాటికివృద్ధిపరచి, అనేకకష్టములకులోనై, అచటనే చిన్న పాఠశాలరీతిని గావించి అచటికికొద్దిమంది విద్యార్థుల రప్పించుకొని రానురాను పెద్దఆశ్రమముగ మార్చి, తమరాత్రియందు గాంచినకలయు పగటియందు తమత్రికరణశుద్ధిచే చేయు కృషియు ఏకీభవించుచున్న కాలమున, వర గంభీర, సుంధవాక్ప్రాయములతో "గీతాంజలి" యను ఒకవేదాంత తత్వబోధినివిప్రథమమున తమమాతృభాషయందు రచించి. మరల ఇంగ్లీషున ప్రకటించి సర్వదేశములకు సంబంధించి నబహుమానమగునట్టిన్ని, లోకవిదితమగునట్టిన్ని "నోబెల్ప్రైజు" [అనగా అప్పటి ఆకాలమునగల గొప్పవేదాంతి భావకవులలో అసమానాగ్రగణ్యులగు ఒక్కరు అట్టిభావకవిగారికీయబడునట్టిన్ని, నోబెల్ అనువారు యేర్పరచినట్టిన్ని రమారమి ఒకలక్షాయాభైవేల రూప్యములధనమును సర్వదేశ సమ్మతముగ ఈయబడు గొప్పబహుమానము] పొందితిరి గొప్ప శక్తిసామర్థ్యములలోకమునకు విశదపరచి ఈప్రపంచమునగల నేటికాలపు కవులకెల్ల కవిసార్వభౌములని కీర్తిపొందుటేకాక, మన హిందూదేశ స్మృతులయొక్కయు వేదాంతములయొక్కయు ఘనసారాంశములు కలియుగమున బహు గొప్పవని నిజముగ చాటించి, మనమాతృభూమియగు భారతదేశమునకు వన్నె దెచ్చిరి.

నేటికిని తమ ఆశ్రమమున పూర్వహిందూమత సిద్ధాంతములకును నవీనకాల పద్ధతికిని సమంజసముగ మార్చి, స్త్రీపురుష విద్యార్థులకు తమ సునిశితప్రజ్ఞచే మార్చిన ఆశ్రమసూత్రముల మనసులయందు బలపరచి, ఆహ్లాదకరములగు యేర్పాటులజేసి, సోదర సోదరీభావములతో ఒక కుటుంబమువలె చెందినవారిరీతిని-మత, జాతి, కులభేదములనున్నూ అందుగల విషాదకరములగు ఆచారములనున్నూ, ఏమాత్రమున్నూ పాటించక యున్న జ్ఞానమునే తమతమ జీవితములకు పరతత్వమునుగాకున్నూ అభ్యసింపజేసి, విద్యయందు తీర్పులజేసి, సత్ శాంతమును పాటింపజేయున [illegible] ఒకమహామంత్రమునరీతి జేయుచున్నారు.

ఇదియునుగాక వివిధములగు మనోవాంఛలకు తగునట్టి అనేకవిధముల విద్యల నేర్పుకొనుటకు వసతులగూర్చియు, నూతన రాగములతో, నవీనపద్ధతులతో, విద్యలయందు చిత్రములతో హిందూనాగరికతను వృద్ధిపొందించుచు, పూర్వమునగల "నలందా", "తక్షశిలా" మొదలగు హిందూ విద్యాపీఠములవలెనే నేటికి మన హిందూదేశమునకు ప్రస్తుతకాలమున గుర్యాదర్శముగ గొప్పవిద్యాపీఠమై "శాంతినికేతన" మనుపేర ఒప్పుచున్నది. మన రవీంద్రనాథ ఠాకూరుగారికి హిందూ దేశీయులందరి పక్షమున నేననేక వినయపూర్వకపు నమస్కారములు లాచరించెదగాక.

ఇచటికి అమెరికానుండియు, జర్మనీ, ఫ్రాన్సు, జపాను, చైనా, సీలోను, హోలాండు, జావా, సుమిత్రా మొదలగు ప్రదేశములనుండి విద్యార్థులువచ్చి విద్యనభ్యసించుచున్నారు. ఇదియునుగాక గొప్పవేత్తలు, జర్మనీ, ఫ్రాన్సు, ఇంగ్లండు, అమెరికా, జపాను మున్నగు ప్రదేశములనుండివచ్చి శాంతినికేతనమునగలశాంతిని, తమతమ గొప్ప విద్యాశక్తులచే అధికశాంతముగ వకలోదై నిజముగ ఆ దేవేంద్రలోకమును ధిక్కరించునటుల చేయుచున్నారు.

ఇందు కళాభవను, విద్యాభవను, కాలేజీశాఖ, శిశువిభాగ్ యింకామొదలగునవి గలవు.

కళాభవను:-అనేక కళలను నేర్పుదురు. "అజంతా","ఎల్లోరా"గుహలు మన నిజాము రాష్ట్రమున గలవనుట మనకు బాగుగ విశదమే. అటువంటి గుహలయందుగల చిత్రకళానిపుణత్వము ప్రస్తుతకాలమున దేశదేశ నిపుణులు వేనోళ్ల పొగడుటయు మనకు తెలిసినవిషయమే. అట్టిఅజంతా ఫ్రెస్కోల మర్మముల బోధించుచూ ఓరియంటల్ మరియు నవీనపద్ధతి అనుసరించి, పెయింటింగులు నేర్పుదురు. అట్టిపెయింటింగులను ఛద్రపరుప పాంతింగుల చేయువిధానమునున్నూ, చెక్కమీద చెక్కడవిధానమున్నూ, శిల్పముల చేయువిధానమున్నూ, సంగీత సాహిత్యములను, నృత్యకళ, నటనాశక్తియు మున్నగు వివిధ్యవిధానములు, చక్కని బోధనలు సునాయాసముగ నేర్పుదురు.

విద్యాభవను:-ఇందు సంస్కృతము, టిబెటియన్ భాషయు, పార్సీభాషయు బౌద్ధ్రిష్టాభాషయు మున్నగుభాషలయందు చలంకారి ఘనమగు పద్ధతిని సుబోధనలు బోధించుచూ విద్యాసాగరులను చేయుదురు.

౨ వ పేజి చూడుడు.

రవీంద్రనాథ ఠాకూరుగారు

శాంతినికేతన ప్రతిష్ఠాపనాచార్యులు

మొదటి పేజీ తరువాయి

కాలేజిశాఖ:-ఇందువిశ్వభారతీబి.ఎ. డిగ్రీలనున్నూ కలకత్తా విశ్వవిద్యాలయమునకు సంబంధించిన డిగ్రీలను ఒసగుటకు చక్కని వసతుల నేర్పరచియున్నారు. విద్యార్థులందరూ తమతమ ఇష్టానుసారముగ కాలముల నియమించుకొని వేరువేరువిద్యల నేర్చుకొనవచ్చును. శిశువిభాగ:-ఇందు అయిదుసంవత్సరములు మొదలు పదహారు సంవత్సరముల వరకు గొప్ప చదువరులగు వేత్తలకలన సైకాలజీ ప్రకారము విద్య గరుపబడియు,వృద్ధకాయులురుగను వృద్ధమనస్కులుగను విపరీత శక్తిసామర్థ్యముల కలవదునట్లు జేయబడుచున్నారు. ఇది బెంగాలీ మాతృభాష గలవారికే గొప్ప శాఖ. వీరికి తమ మాతృభాషయందుగల ప్రేమ, భక్తుల చెప్ప నలవిగాదు.

రవీంద్రనాథ ఠాకూరుగారి ముఖ్యమగునట్టిన్ని, ప్రియమగునట్టిన్ని కృషికై యేర్పాటు చేయబడిన మరొక విద్యాపీఠముగలదు. ఇయ్యది శాంతినికేతనమునకు ఒకటిన్నర మైలు దూరమునవున్నూ, చిన్నచిన్న పల్లెలకు మధ్యనున్నూ గలదు. ఈ విద్యాపీఠముపేరు "శ్రీ నికేతను"

ఇచట కోఆపరేటివ్ బ్యాంకు, పల్లెపునర్నిర్మాణశాఖ, సిరికల్చరు [అనగా పట్టుపురుగల పెంచి పట్టు తీయుట,]యింజనీరింగుశాఖ మెటీరియాలజీ. చేతిపనులశాఖ-శిక్షణ శాస్త్రము అనుమొదలుగాగల విభాగములు గలవు.

ఇందుమూలమున ముఖ్యముగ పల్లెవాస్తవ్యులకు, విద్యగరపియు, శుచిశుభ్రముల నేర్పియు, వ్యవసాయ మెలకువల నేర్పియు, ఐకమత్యమును మహాశక్తిని గ్రామవాస్తవ్యులకు సమకూర్చియు మందులచే రోగవిముక్తుల జేసియు వేవేలవిధముల నానాటికి తమంతటతాము సత్ప్రవర్తనల కలవడి సర్వకాలములయందు సుఖజీవనముల గడపునట్లు నేర్పుచూ,కోఆపరేటివ్ కంపెనీ ద్వారా ఋణబాధల తొలగించియు సహాయముచేయుచున్నారు.. ఇదియునుగాక పల్లెలయందు చేతిపనులను నేర్పి, వారు చేసిన అట్టిపనులను కలకత్తాయందు విక్రయించియు వారికి సహాయభూతులగుచున్నారు. ఇట్టిపల్లె సేవాసంఘము చేయుపనులన్ను,చూడవలయునే గాని వ్రాయ నలవిగాదు.

ఇచట చేతిపనులనుగాను బహునిపుణులను ఉంచి లక్కతో చేయబడు పిల్లలాడుకొను బొమ్మ సామానులు, రంగులువేయుపని, నేతపని, తోలుమీద నగిషీపని, మృదంగము, వ్యవసాయము నిర్విఘ్నకొల్లనూ, గొర్రెలనూ, మేకలనూ మొదలగువాటిని పెంచు విధానమునున్నూ, ఆవులనూ గేదెలనూ పెంచి వాటి పాలు తీయు విధానమునున్నూ పట్టుపురుగుల పెంచుటయూ మొదలుగాగలవి నేర్పుదురు. అప్పై చెప్పబడినపనులయందు శిక్షణాస్త్రమును విద్యాశాఖపిల్లలను ఉంచి నేర్పుదురు. అనగా గ్రామములనుండి విద్యార్థులరప్పించి వారిని అప్పై చేతపనులయందును, విద్యాబుద్ధులయందునూ ఘనులనుజేసి, సత్ నాయకులగునట్లు వారిని పెంపొందజేసి మరల పల్లెలకు ప్రజాసేవకొరకును. ఘనమగుపనుల చేయుటకొరకును పంపుచున్నారు.

ఇట్లనేక మహోన్నతమగు పనులనుజేసి ఆమహాపురుషులగు శ్రీరవీంద్రనాథ ఠాకూరుగారు మనకు తార్కాణ రూపమున వెలయుచున్నారు. ఇచటపల్లెసేవకై, లేదా పల్లె పునర్నిర్మాణమునకైగల విద్యార్థుల నందరిని గూడ అప్పై అన్నివిద్యలయందు నేర్పరులజేసి పల్లెలయందు మీటింగుల చేసియు, సద్విషయముల బోధించియు, ఆపల్లెలందుగల దోషముల నాశనము చేసియు అచ్చటికృషికులకు బహురీతుల సహాయము చేసియు ఘనమైన పనుల నేర్చుకొనుచున్నారు. అంటువ్యాధులకాలమున వీరుచేయు శ్రమతోగూడిన సహాయముల చూచియే తీరవలయును.

అచుట్టుప్రక్కలగల సంతాలురను అడవి జాతిప్రజలకు నాగరికతయు, విద్యయు నేర్పి త్రాగుడు, జూదము మొదలగు విపాదకరమగు దుష్టపనులనుండిమాన్పి హిందూమతమును స్వీకరించునటుల జేయుచున్నారు. వారియందు బాలభట సేవాసంఘదళములగూర్చి అనేకరీతులవారికివారై సంరక్షించుకొను విధానముల నేర్పుచున్నారు.

ప్రస్తుతము మనరవీంద్రనాథ ఠాకూరుగారు అనేక రసవంతములగు నాటకముల వ్రాసి వాటిని తమవిద్యార్థులచే నాట్యభావముల నప్పించునటుల జేసియు, సిలోను, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, అలహాబాద్ మొదలగు ప్రదేశముల ప్రదర్శించి వయస్సున బహువృద్ధులైనప్పటికిని మనస్సున తమవృద్ధాప్యమును పాటింపక, యుక్తయువకులవలె ధనము సంపాదించి గొప్పవిషయములు వెలుపరచుటకై తమఆశ్రమమును పోషించుచున్నారు. ఇదియునుగాక వీరు మన నిజాముప్రభువుగారి ప్రేమను బహువిధముల బడసి కొంత ధనమునుగూడ గొంపోయి తమ ఆశ్రమమున ఇస్లామికుకల్చరును వృద్ధి చేయుచున్నారు. మహోన్నత మహానీయులగునట్టిన్ని, జగత్ప్రఖ్యాతి గాంచినట్టిన్ని మన నిజాముప్రభువుగారు పల్లె సేవాసంఘములగూర్చి ప్రస్తుతమున తమరైతుప్రజలకుసూచ్చుచున్న నిర్విఘ్నసుఖముల మనము నిజముగ చూచుచు వినుచునేయున్నాము. ఇట్టిపల్లెసేవాసంఘముల కైతమదేశమునుండియుక్త విద్యార్థుల అఘనులగు రవీంద్రనాథఠాకూరగారి ఘనఆశ్రమమునకు పోవు వసతులగూర్చిన విషయము మనకు తెలిసియేయున్నది. అట్లుసంపగా వెళ్లి, అచట అఘనవిద్యనభ్యసించి ప్రస్తుతమున అనేకవిధముల పల్లెలకు గొప్పగొప్పపనుల జేయుటకై పాటుపడుచున్న వ్యక్తులను మనముచూచుచునేయున్నాము. కొద్దికాలమున అట్టికృషికుల మహోన్నతము మనమువినుచున్నాము. ఇటులనే మైసూరు, బరోడా మొదలగు ప్రదేశములనుండియు, మన హిందూదేశమునగల ఇంకొ గొప్ప మహారాజులకడ్డనుండియు అనగా బరోడా, పిఠాపురం, మైసూరు మొదలగువారినుండియు ధనసహాయములపొందుచు తమఆశ్రమమును వృద్ధిచేయుచున్నారు. వచ్చునెలలో వీరు, వీరివిద్యార్థులలో ఢిల్లీకివెళ్లి ఒకగొప్పనాటకమును ప్రదర్శింపనున్నారు.

ఇన్నింటికి తమ దేశీయులను "నిష్ఫలముల గు డిగ్రీలను పొందుటకంటే- [నిష్ఫలము లన్నందులకు పాఠకులు మరియు రసికులు నన్ను మన్నింతురుగాక, అనగా సాఆర్థము అడిగ్రీలతోబాటు వివేకము గలవారలై జ్ఞానసముదాయమునందును,లోకానుభవమునందును డిగ్రీల పొందవలయును. ఎంతమంది డిగ్రీలుకలవారు లేరు, అందు కొద్దిమంది మాత్రమే కీర్తివిశేషముల సంపాదించి లోకసేవలయందు పాటుబడి తమతమ జ్ఞానదీపికలను ప్రకాశింప జేయుచున్నారు. అట్లుడిగ్రీలుకలవారలేకాదు, డిగ్రీలులేనివాడుకూడ వేలడిగ్రీలు కలవారికంటె నివురుగప్పిన నిప్పువంటి జ్ఞానసముదాయములతో రానురాను ప్రజ్వరిల్లి మహోన్నతమగు గుణసంపత్తిచే ప్రకాశించుచున్నారు. తార్కాణ రూపమున మన మనేకమంది విజ్ఞప్తికి తెచ్చుకొనవచ్చును. కాన అట్టి సత్ప్రవర్తనల కలవడి మహత్తరములగు విషయముల గ్రహించుచూ, మూర్ఖమును. సౌరద్రోలి ఘనములగుపనుల జేయుచు, జ్ఞానసంపత్తిచేమూడుచుక బీదకాపుగముల గత్యపీనమై, భిన్నప్రాంతరముల నివసించినను యోగభావముల మనస్సులకు నచ్చునటుల జేయుచు తమజీవితమును ప్రజలకును, తమఆశ్రమశిష్యులకును తార్కాణ రూపమున వెలయుచున్న ఈ మహానుభావుని ముఖారవిందము కొంతచూచినను పాపములు పరిహారము కావచ్చుననుటకు సందియము లేదు. కాన పూర్వజన్మసుకృతము కొంతయూ తమ త్రికరణశుద్ధిచేచేసిన స్వకృషియంతయూ కలసి నేటికి రవీంద్రులవారి కాంతి అనిష్పత్తపాతమగునట్టిన్ని, నిర్మలమగునట్టిన్ని సూర్యకాంతివలె ప్రకాశించుచున్నది ఇట్టిఘనవనఆశ్రమాధీశులగునట్టిన్ని ముక్తిలోకానికి మార్గనట్టిన్ని, సర్వకుల సర్వమతముల నేకీభావపరచినట్టిన్ని, ఘనవిద్యానిపుణ సాంప్రదాయులైనట్టిన్ని ఈమహానుభావునికి అలోకలోకాధీశులగునట్టి ఈశ్వరుడు ఇహపరముక్తియు, ఆయురారోగ్యసంపత్తియు గలుగజేయునుగాక!

సంతానము వలదనుకొనినపుడు సంభోగపు హక్కు లేదు

సృతినిబంధనకు గాంధిమహాత్ముని వ్యాఖ్యానము

ఉపోద్ఘాతము,

సంతానవిరోధోద్యమము [illegible] మార్గరెట్ సేంజర్ అనునామె [illegible] జరిగిన అఖిలభారతీయ మహిళామహాసభ [illegible] మహాత్మునికి [illegible] కూడ గాంధి మహాత్మునిదర్శించి, [illegible]

[illegible]

[illegible]

[illegible]

మహాత్మునితో [illegible]

[illegible]

రాజీపద్ధతి

ఇట్లు సేంజరమ్మయు మహాత్మునును మా [illegible]

[illegible]

స్త్రీలకు మహాత్ముని సూచన

[illegible]

సంతానేచ్ఛయున్నపుడే సంభోగపు హక్కు

[illegible]



గ్రామ సమాచారములు

ఓంకారేశ్వర కల్యాణోత్సవములో మహమ్మదీయులు సంతోషముతో పాల్గొనుట

[విలేఖరి]

నందివనపర్తి: ౧౮ మార్చి ౧౯౫౬

మహారాజా కరీకిషన్‌ప్రసాదు బహదర్ గారి జాగీరగు ఈ గ్రామములో శ్రీఓంకారేశ్వరుని కల్యాణము ఫా, బ. ౧ లగాయతు షష్టితో పూర్తి అయినది. అగ్నిగుండముల దినమున, రథోత్సవముదినమున ఈచుట్టుపట్ల గ్రామముల వారు సుమారు ౩-౪ వేలమంది హాజరయిరి. మా గ్రామములో నూతనముగా స్థాపించబడిన స్కౌటుసంఘ బాలురచే ప్రా సం|| మొ|| ౧౦-౨ సంవత్సరముల బాలురచే ప్రజలకు సౌకర్యములు చేయబడెను. పోలీసువారుకూడా పిల్లలను ప్రోత్సహించిరి. హిందువులు, మహమ్మదీయులు అతిసంతోషముతోను, మిత్రతతో నుఈ కల్యాణము జరిపిరి. కాని విన్నతిగో వసంతము జల్లుకొనుచుండు కాలమున శేరంపేట పట్వారీ మహమ్మదీయుడు జనసమూహములో నుంచి సైకిలుమీద వెళ్లుచుండగా వసంతనీళ్లు వారిమీద పడుటచేత ఆగ్రహముకలిగి మా గ్రామ పట్వారీకుమారుడు శ్రీనివాసరావు అనే పిల్లవానినిపట్టికొట్టబోగా మా గ్రామ మహమ్మదీయులు వెంటనేవచ్చి భజనసమూహమునకు నీకిఛోళ్లటమువది తప్పుకాని వారిది తప్పుకాదు అని వారించి వారిని శాంతపఱచి పంపివేసిరి.

మంత్రప్రయోగంచే స్త్రీకి స్మృతి తప్పుట

నిజామాబాదు: ౧౮ ఆర్దిబెహస్తు

బోధనులోని ఒక బావిలో నొకస్త్రీ పడెను. వెంటనే వార్త చేరగా రక్షకభటవారు పోయి ఆ స్త్రీని బయటకులాగిరి. అంత భూతావుని చేసినందున స్మృతితప్పి బావిలో పడితినని ఆ స్త్రీ చెప్పినది...... కాని ఆత్మహత్యనేరము ను తప్పించుకొనుటకిది మంచిసాధనమని జనములో ననుకొనుచున్నారు.

సామానుల లారీలో ప్రయాణీకులు

లారీ పట్టీకొట్టుట

గుల్బర్గా: ౧౮ ఆర్దిబెహస్తు

మొన్నటి శుక్రవారమురాత్రి జలూరాబాదు నుండి సదాశివపేటకు పోవుచున్న మోటారులో ఒకటి అష్టముపడినందున ఒక ప్రయాణీకుడు రెండుగంటలలో మరణించెను. ఇద్దరుము గ్గురికి గట్టిదెబ్బలుతగిలెను. సామానుమోయుటకుగానున్న ఈలారీలో నొంగ తనాన కొందరు ప్రయాణము జేయుచుండిరి.

పాముకాటుకు అరబ్బీ మంత్రము

నవాబ్ మెహిదిజంగ్ బహదర్ గారి జాగిరులోచేరిన తాండూరులో కొన్నిరోజులక్రింద ఒకవృద్ధునికి నాగుపాము కరిచెను. హకీములు ఎన్నోమందులువేసినను లాభములేదయ్యెను. అప్పుడు అక్కడి మున్సిపులగు అసాకర గారు స్నానముచేసివచ్చి కొన్ని అరబ్బీమంత్రములు చదివిరి. వెంటనే పాము ఒక కలుగులో నుంచి వచ్చివిలచెను. ఇంకొక మంత్రము చదివేవరకు పాముకాటుకగిలిన అవృద్ధునికి విషము దిగి స్పృహవచ్చెను.

రాళ్లవానలు

గుల్బర్గ: ౧౮ ఆర్దిబెహస్తు

షాహాబాదు తాలూకాలోని గోగియను గ్రామములో పెద్దవానగురిసి రాళ్లుపడినందున ఎంతో నష్టము కలిగినది. నోటికివచ్చినపంట నాశనమైనది. వందలకొలది పశువులుచచ్చినవి... ౪ మనుష్యప్రాణములుగూడా పోయినవి.

సంతానము వలదనుకొనినపుడు సంభోగపు హక్కు లేదు.

మూడవ పేజి తరువాయి.

నచ్చుటచే దానిఅర్థమునుగురించి మార్చినాటి హరిజనపత్రికలో ఒక వ్యాసమును వ్రాసినాడు.

ఇదివరకంతయు మహాత్ముడు "దంపతులి రువురును సమ్మతించి సంభోగించుచుండునంత వరకు, సంతానేచ్ఛలేకున్నను, వారు స్మృతిశాస్త్రాతిక్రమణచేయక వివాహోద్దేశ్యమును సాధించుచున్నట్లే" యని తలచుచుండెడివాడట. కాని ఇప్పుడు వాదిహృదయములో నిశ్చయమైపోయెను గా, "సంభోగముయొక్క ఉద్దేశ్యమంతయు సంతానేచ్ఛయేగాని, కామసంతృప్తి గాదు." ఇంతకాలమువనను సంభోగక్రియ న్యాయమైనదేయనియు, నిర్దోషమనియుతలచుచుండె, శాస్త్రోక్తవ్యాఖ్యాన ప్రకారము కేవల కామసంతృప్తి తుచ్ఛమగును. ఇదికఠోరసిద్ధాంతమనిపించవచ్చును గాని. ప్రాచీనహిందూమహర్షులు వివాహమునుగూర్చి శ్రద్ధముగ శాస్త్రీయముగ విచారణచేయగా తేలినదిది. కనుక దీనినుండి తప్పించుకొనజాలమని మహాత్ముడనుచున్నాడు.

ఉద్దేశ్యమును బట్టి కృత్రిమోపకరణముల ను ప్రయోగించుచు సంభోగఫలితమునుండి తప్పించుకొనజూచుట "గొప్పతప్పు" అని మహాత్ముడు వాదమాత్రమునకైగాక "తన బాధ్యతను సంపూర్ణముగ గుర్తించియే" వ్రాసినాడు.

"సంతానమును నియమబద్ధముచేసి, ఒకపరిమితిలో నుంచవలెనని కృత్రిమమార్గావాదకులును, ఇతరులునుకూడా అంగీకరింతురు. ఆత్మనిగ్రహముచే సంతానమునిరోధించుట కష్టమని మనదాని కాదనలేము. కాని మానవుడు తనజన్మఫలమును పొందవలెనన్న, వేరేమార్గము లేదు. ఇప్పుడు చర్చించబడుపద్ధతి [కృత్రిమోపకరణముల నుపయోగించుట] అందరును అవలంబించినచో మానవుడు నైతికపతనమునను భవించగలడు.

స్త్రీ పురుషలింగములయొక్క ప్రయోజనము వివాహితులగు దంపతులకు సౌఖ్యమైనంత శ్రేష్ఠతమమైన సంతానమునుకన్నుటయే. కాబట్టి, దంపతులిరువురును సంభోగమునకొక్క, ఉత్కృష్టతమగు సంతానమును వాంఛించునప్పుడే ఆవయవములకు పనిపెట్టవలెను. కావున సంతానేచ్ఛలేని సంభోగేచ్ఛ అక్రమమైనదని తలచి నిగ్రహించవలెను."

ఉత్సవ సమయ శీర్షిక ఇక్కడ కనుగొనబడినది

రాజాబహద్దురు వేంకట రామారెడ్డి, ఓ. బి. ఇ. గారి జన్మదినోత్సవము

నిరసు శనివారము నాడు సాయంకాలము ఆ నగరంటలని బాలికలకున్నత పాఠశాలయొక్క ప్రాతవిద్యార్థినీ సంఘపక్షమున సుల్తాను బజారులోని రెడ్డిబాలికలవసతిగృహమున శ్రీ రాజా బహద్దురు వేంకటరామారెడ్డిగారి జన్మదినోత్సవము జయప్రదముగా జరుపబడెను-బాలికల ప్రార్థనజరిగినపిమ్మట పాఠశాల కార్యదర్శులగు శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారు నాటి కార్యక్రమమును సభ్యుల కెరుకజేసిరి. ప్రాతవిద్యార్థినీ సంఘకార్యదర్శినియగు శ్రీమతి [illegible] వేంకటరమణమ్మగారు సన్మానపత్రము చదివి శ్రీవారికర్పించిరి. [illegible] శ్రీమతి వేంకటరమణమ్మగారు [illegible] శ్రీ రాజా బహద్దురుగారు [illegible] [illegible]

యనునేయుదురు వారిని ఆహ్వానించి ప్రోత్సహించు యేర్పాటుకొనబడెను. [illegible] రాజాబహద్దురు గారు [illegible] [illegible] రాజా బహద్దురుగారు జన్మదినోత్సవ [illegible] విద్యార్థినులచే [illegible] సంతోషమును ప్రకటించుచు [illegible] [illegible] కార్యక్రమము ముగిసెను.

నిజాం ప్రభువుగారి సామ్రాజ్య భక్తి

సామ్రాజ్య దినోత్సవమునాడు ప్రభువుగారి రేడియో ఉపన్యాస విషయము

మ. ఘ. వ. నిజాంప్రభువుగారు సామ్రాజ్య దినోత్సవమునాడు చక్రవర్తిగారియెడ భక్తిని ప్రకటించుచు ఉపన్యాసమును బ్రాడ్ కాస్టు చేసెదరని ఒక రాయటరువార్త తెలుపుచున్నది.

మొహర్రంలో మాల్గుజారికచేరి

మాల్గుజారి కచేరి మొహర్రం ౮-వ తేదులలో ఉదయం ౭ నుండి ౧౧ వరకు తెరచి యుండును.

గురువారమునుండి సంవత్సరాదిపండుగవల్ల సెలవు.

వ్యవస్థాపకుడు



గోలకొండపత్రిక

యువ నామ సం॥ ఫాల్గుణ బ॥ ౧౫

సోమవారము

పటేళ్ల రాజీనామాలు

(౧)

ప్రభుత్వముగాని, రాజుగాని, రాజ్యపాలనము గాని ధర్మసంస్థలుగా నుండవలయునన్న, వాటి ముఖ్యోద్దేశ్యము ప్రజల క్షేమ సంరక్షణమే ప్రధానముగా గల్గియుండవలెను. ఈ అభిప్రాయము ప్రజా ప్రభుత్వముగల ప్రతి స్వతంత్రరాజ్యము నందును అంగీకరింపబడుచున్నది. ఈ ప్రధానసూత్రమును బహిరంగముగ కాదనువారు మన దేశములోకూడ లేరు. కాని అంతరంగికముగ అనేకులు ప్రభుత్వోద్యోగులు తాము ప్రజల కష్టములను గూర్చి ఆలోచింపకుండ భిన్న పరిస్థితులను తగినట్లు నిర్ణయింపబడిన పన్నును ఏ మోహమాటముగాని లేక వసూలుచేసి సమర్పించుటయే ప్రధానముగ నెంచుచు, తమవశమునలేని కారణములచే పన్ను చెల్లింపలేని జాలి స్థితిలోనుండు రైతుల కష్టములను ముందుగా ప్రభుత్వమువారికి తెలియజేయుటకు భయపడుచుందురు. అట్లు తెలియజేయుటవలన తాము పై అధికారుల దృష్టిలో ఎందుకును పనికిమాలినవార మగుదుమని వారలభయము. ఇట్లే యనియొ రకను ప్రతి అధికారియు భయపడుచుండుట పరిపాటిగజూచుచున్నాము. రైతు పన్ను చెల్లింప శక్తిలేదని వాస్తవముగ తెలిసికొనియున్నప్పుడు కూడ పై అధికారులను సంతృప్తి పరచవలెనను ఆతురతతో ఉద్యోగి ఇట్లుచేయుట తటస్థించును. కాని ఎప్పుడైనను కష్టము నాలుక పరుసగా కొన్ని సంవత్సరములు రైతుస్థితి అతిహీనముగనుండె, ప్రభుత్వోద్యోగి ఎంతవరకు [illegible] ప్రయత్నించినను, ఏమిగాని [illegible], భయకర స్వభావముగల ఉద్యోగి యైనను రాజీనామానియు [illegible] జనును, లేదా ధైర్యముతో వాస్తవ స్థితిని పై అధికారులకు తెలియజేయవలసినదైన యుండును.

అహమ్మదాబాదు.. జిల్లాలోని అనాలి గ్రామపు మాలీపటేలును పోలీసుపటేలును రాజీనామాల నిచ్చుటకు కారణమేమియో, కారణమని తెలియవలసి యున్నది. ఆ జిల్లాలో కొన్ని సంవత్సరములుగా పంటలులేకపోవుటచే, రైతులకు తిండికే పరిస్థితి లేకపోగా, పన్నుచెల్లింపజాలక వసూలుచేయుమన్న ఎక్కడినుండి ఉత్పత్తి కావలెను? కాబట్టి ఆ ఉద్యోగులు రైతుల స్థితి జూచి జాలిపడి, మనస్సు కరిగి, "అయ్యో, ఇటువంటివారివద్ద మన మెట్లు పన్ను వసూలు చేయుట" అను దాక్షిణ్యభావముతో, తమ ఉద్యోగములకు రాజీనామాల నిచ్చిరనుటకన్న, వారలెంత యత్నించినను, పన్ను వసూలుచేయజాలమని తెలిసి, చేయకున్న పై అధికారులవల్ల మాటపడుదుమేమో యను భయముచేతను, ఏమి లేదనక, రాజీనామాలే గతియని తలచియుండవలెననుట సరియైనమాట.

మంచి బలవంతులును, గౌరవము గలవియును ప్రజాభిప్రాయము గల బ్రిటనువంటి దేశములలో, ఇటువంటి విషయములలో ఇట్టి భయములు లేకుండ వాస్తవ పరిస్థితులను దృష్టిలో నుంచుకొని దానికి తగినట్లు న్యాయమార్గమవలంబించుటకు ఉద్యోగులకు మన దేశములోకంటె ఎక్కువ అవకాశము కలదు.

నిజాంప్రభువుగారు ఢిల్లీకి పోవుటకుగల కారణాలు

ఒక గొప్ప భారతీయుడు చెప్పిన అభిప్రాయము

కొత్తఢిల్లీ: ౨౦ మార్చి—

హైద్రాబాదురాజ్యవ్యవహారములందు ఎక్కువగా తెలిసియున్న గొప్పప్రముఖ్యతగల భారతీయుడొకడు నిజాంప్రభువుగారు ఢిల్లీకి వెళ్లుటకు మూడుకారణములని చెప్పుచున్నాడు. అవియివి:-

౧ బేరారువిషయము,

౨. అఖిలభారతీయ సమాఖ్య [ఫెడరేషన్],

౩. మంత్రివర్గములో మార్పు.

హైద్రాబాదురాజ్యపు యువరాజు (ప్రిన్సు) బేరారు అధిపతియగుటకును, ప్రభువుగారి జన్మదినోత్సవపు [illegible] బేరారులో జరుగుటకును, [illegible] అనేకకారణముల [illegible], బేరారులో [illegible] తమపాలు, [illegible] నుండుటయు, [illegible] మంత్రివర్గము [illegible] అంగీకరించి యుండెను.

కాని ప్రస్తుత భారతదేశమంత్రియగు [illegible] పై [illegible] కష్టము [illegible].

[illegible] ప్రభుత్వము [illegible] నిజాంప్రభువుగారు [illegible] చున్నారు.

అఖిలభారత సమాఖ్య [ఫెడరేషన్] [illegible], నిజాంప్రభువుగారి [illegible].

ఇక మంత్రుల [illegible], [illegible] ప్రభువుగారు [illegible].

పటేళ్ల రాజీనామాలు

పన్ను వసూలుచేయజాలనందున

అహమదాబాదు: మార్చి౧౪:

సంవత్సరముకొలదిపంటలునిలువనందున, భూమిశిస్తు వసూలుచేయుటలో ప్రభుత్వమునకు తోడ్పడజాలకున్నామని మహబూబాబాదు జిల్లాలోని అనాలిగ్రామ పోలీసుపటేలు మాలిపటేలు తమ రాజీనామాలను జిల్లాకలెక్టరుకు అందజేసిరి.

అంతర్జాతీయ పరిస్థితులు

[ఒకవిలేఖరి]

జర్మని రైను నదీప్రాంతమునకు సేనలను పంపింది నేనాడు అందరూ మళ్లీ ఇంకొ యుద్ధం తప్పదని భయపడ్డారు. కాని అటేదీ జరగేలేదు. ధరలు పెరుగుతాయి, యుద్ధముమాట అని ఆశించిన వ్యాపారస్థులంతా తెలుసుకొని [illegible] ప్రారంభించవచ్చునని [illegible].

జర్మని రైను నదీప్రాంతానికి సేనలనంపిన [illegible] ఇదివరకే [illegible] తెల్పియున్నాము. ఫ్రాన్సుకు జర్మనిపక్కదేశం. [illegible] అధికారం [illegible] ఒకముఖ్యకారణం. [illegible] అందులో గెలిచిన పక్షంలోచేరిన ఫ్రాన్సు జర్మనిని [illegible]. [illegible] తిన్నీ [illegible]. అందువల్ల యుద్ధానంతరం [illegible] జర్మని [illegible]. అంతటితో వర్సైల్స్ సంధి [illegible] జర్మనికి ఫ్రాన్సుకు మధ్య [illegible] చేయుటకు [illegible]. ఇంకా [illegible] లొకార్నో [illegible].

[illegible] సంధి [illegible] మాంచెస్టరు [illegible] జర్మనీ [illegible].

[illegible] లొకార్నో సంధి [illegible].

[illegible]

ఈ స్పష్టతో [illegible], ఫ్రాన్సు [illegible] సైనిక [illegible]. జర్మని సేనలను ఫ్రాన్సు [illegible]. [illegible] లొకార్నో సంధిని [illegible]. కాని యుద్ధప్రమాదములు [illegible]. అంతర్జాతీయ [illegible] ఫ్రాన్సు [illegible] జర్మని [illegible].

ఇంకా, ముస్సోలినీ [illegible] ఫ్రాన్సు [illegible] జర్మని [illegible].

[illegible] ఫ్రాన్సు [illegible] [ ]

[illegible] లొకార్నో [illegible]. [illegible] జర్మని [illegible].

లొకార్నో సంధిమూలకము [illegible] ఫ్రాన్సు [illegible]. ఫ్రాన్సు [illegible] అభిప్రాయము [illegible]. ఇప్పటికిని [illegible] లేదు.

ఇప్పటి ఉర్దూవిధానములో మార్పు లేదు

ప్రారంభవిద్యకై విద్యాపన్ను వసూలు

ఉండే కళాశాలలో కొన్ని వృత్తికళాశాలలుగా మార్చబడును.

మహారాష్ట్ర విద్యావిధాన సంస్కరణను గూర్చి ఆలోచించి, విచారణచేసిన మెకంజీ కమిటీ నివేదికను తయారుచేసినదనియు, ఆనివేదిక ఇపుడు ప్రభుత్వ సభాసదుల ఆలోచనలో నున్నదనియు తెలియుచున్నది.

ఉర్దూవిధానము మారదు

మెకంజీకమిటీయెకుట సాక్ష్యమిచ్చినవారలలో పనేకులు సెకండరీ విద్యాంతమువరకు విద్యను విద్యార్థుల మాతృభాషలలో నేర్పవలెననియు, అటుపైని కళాశాలదశలో విద్యను ఇంగ్లీషుద్వారా నేర్పవలెననియు చెప్పియుండిరికదా. మెకంజీ కమిటీవారిపుడు, ప్రస్తుతము అమలులోనున్న ఉర్దూవిధానమును మార్చ వీలులేదని శిఫారసుచేసినట్లు తెలియుచున్నది. ౫ వ తరగతివరకు మాత్రము, అనగా ప్రారంభ విద్యలో, మాతృభాషద్వారానే విద్యచెప్పబడును. సెకండరీదశలోను, కళాశాలదశలోను విద్యను ఏభాషలో చెప్పవలసినది అనువిషయములో చాల భిన్నాభిప్రాయము లుండెననియు, అందుచే యిపుడేమియు మార్పుచేయ వీలులేదనియు తలచబడెనట.

నైజాంకాలేజి గతి

మనరాష్ట్రములో ఉస్మానియా విద్యాపీఠము నెలకొలసినదేగాని మరల మద్రాసు విద్యాపీఠమునకు అనుబంధముగా ఒక కళాశాలను,ఉస్మానియా విద్యాపీఠమునకు అనుబంధముగానో కదాని ప్రభుత్వమువారు ఖర్చుపెట్టుకొని భరించుట బాగులేదు అని మెకంజీగారు సూచించియుండిరికదా! ఆసూచన విషయమై వచ్చిన అభిప్రాయములలో అనేకములు ఉస్మానియా విద్యాపీఠ విధానమగు "ఉర్దూద్వారా విద్యనేర్పుట" యిష్టముకాని అనేకులు ఇపుడు నైజాంకాలేజివలన లాభము పొందుచున్నారనియు, నైజాంకాలేజిని మద్రాసు విద్యాపీఠము నుండి తొలగించి ఉస్మానియాపీఠముతో చేర్చినచో అలాభము తొలగుననియు సూచించియుండెను. ఈవిషయములో మెకంజీ కమిటీవారు నైజాంకాలేజీని మద్రాసు విద్యాపీఠమునుండి తొలగించి ఉస్మానియాపీఠమునకు అంటగట్టవలెననియు, కాని విద్యనేర్పుపద్ధతి ఇప్పటివలెనే ఇంగ్లీషుభాషద్వారా నేర్పబడుపద్ధతిని మార్చక అట్లేయుంచవలెననియు నిర్ణయించినట్లు తెలియుచున్నది. నైజాంకాలేజీ పరిపాలకవర్గమునకు ప్రొఫెసర్ భాస్కెలరుగారు అధ్యక్షులుగనుండి ఆకాలేజిపరిపాలనపైనను, ఉస్మానియా విద్యాపీఠపు ఇంగ్లీషుశాఖపయినను పరిశీలనాధికారము కలిగియుండగలరు.

విద్యలో నాలుగుదశలు

మెకంజీగారు ౧ వ తరగతి మొదలు ౫ వ తరగతివరకు ప్రారంభ విద్యాదశయు, ౬ వ తరగతిమొదలు ౧౦వతరగతివరకు సెకండరీదశయు, ౧౧వ తరగతిమొదలు ౧౨ వ తరగతివరకు కలీజియేటుదశయు, ౧౩ వ తరగతిమొదలు ౧౪వ తరగతివరకు విశ్వవిద్యాపీఠదశయు—అని విద్యావిభాగమేర్పరచి, ప్రారంభవిద్యయందు సామాన్యవిద్యయు; సెకండరీదశలో గ్రామములలో వ్యవసాయవృత్తికి సంబంధించిన ముఖ్యవిషయములు ముందుగా ఆచరణలో ఉపకరించునట్టి నిర్బంధముగా నేర్పుకొనవలసిన ఏర్పాటుగలవిద్యయు; పట్టణములలో విశ్లేషణమంగము నున్నగు చేతిపనులు నిర్బంధముగా నేర్చుకొనవలసిన ఏర్పాటుగలవిద్యయు [31 కలీజియేటుదశలో వ్యవసాయమునకు వేరుగా కొన్ని, సామాన్యవిద్యకు వేరుగాకొన్ని, పరిశ్రమలకు వేరుగాకొన్ని కళాశాలలను ఏర్పరచవలెననియు సూచించియుండిరి. మెకంజీకమిటీవారు ఈ సూచనల నంగీకరించినట్లు తెలియుచున్నది. ఇపుడుండే కళాశాలలోనే ఈ మార్పు

వృత్తివిద్య పెట్టినను, మరేవిద్య పెట్టినను మార్పు ప్రస్తుతము ఉండే కళాశాలలోనే చేయబడునట్లు తోచుచున్నది. వరంగల్లు ఇంటర్మీడియేటు కాలేజి వ్యవసాయ కళాశాలగా మార్చబడవచ్చును. గుల్బర్గాలోను, ఔరంగాబాదులోను ఉండు కళాశాలలలో పారిశ్రామికవిద్య నేర్పబడును. మెదకులో పరిశ్రమలకుగాను క్రొత్తగా నొకకాలేజి స్థాపించబడవచ్చును. సామాన్యవిద్యకు ఇక రెండేకళాశాలలుండును. ఒకటి నైజాంకాలేజి, ఇంకొకటి హైదరాబాదు నగరములో నుండు ఉస్మానియా కళాశాల.

ప్రారంభవిద్య

ఒకటిమాత్రము ముఖ్యమైన సూచనగలదు. ప్రారంభవిద్య చాల ముఖ్యమని తలచి దానికిగాను సంవత్సరమునకు ఒకకోటి రూపాయలైనను ఖర్చు చేయవలసి యుండునని సూచించబడినట్లు "హైదరాబాదు బులెటిను" పత్రికకు తెలియుచున్నది. సంస్థానములు, జాగీర్లు కూడ విద్యావిషయములో ఖాల్సా ప్రభుత్వాధికారములకులోబడునట్లుఏర్పాటుచేసి, ఈభారమును ఖాల్సాప్రభుత్వము వహించగల్గునట్లు చేయుటకై జాగీర్లు, సంస్థానములనుండియేగాక, సామాన్యముగా జనులనుండియు విద్యపన్నును వసూలుచేయవలెనని శిఫారసు చేయబడినది.

స్త్రీవిద్య

స్త్రీవిద్యలో గృహనిర్వహణము చేర్పవలసినదని ఫరిదుంజిసతి చెప్పినది. అదిఅంగీకరించబడెనట.

మెకంజీకమిటీ నివేదిక నామోదించవలదు

ప్రజాపక్ష విద్యామహాసభ ప్రార్థన

మెకంజీ కమిటీనివేదిక ఇంకను అధికారరీత్యా ప్రకటించబడలేదు. అప్పుడే ప్రజాపక్ష విద్యామహాసభవారు మ.ఘ.వ. నిజాంప్రభుత్వ సభవారిని, ఈనివేదికను వెంటనే అమోదము ను తెలుపవలదనియు, చేయబడిన శిఫారసుల పై ప్రజాభిప్రాయమును గమనించవలసినదనియు ప్రార్థించినట్లు తెలియుచున్నది.

సుల్తానుబజారు ఆర్యసమాజ వార్షికోత్సవము

సుల్తానుబజారు ఆర్యసమాజపు ౨౭ వ వార్షికోత్సవము ౧౧-౧౪ ఖుర్దాదు ౧౩౪౯ ఫ. జరుగనున్నది. పండిత భగవతదత్త బి. ఏ. డి. ఏ. వి. కళాశాల రిసర్చికాలేజ లాహోరు, పండిత దేవేంద్రనాథశాస్త్రి, పండితవరదత్తశాస్త్రి, వేదభూషణ మరియుపండిత విష్ణుస్వరూప్‌గారు పాల్గొనెదరు. ఈ పయి ఉత్సవ సందర్భమున ఒక సర్వధర్మ సమ్మేళనము కూడా జరుగగలదు.

హైదరాబాదు హిందువుల కష్టాలనుగూర్చి ప్రధానమంత్రికి విజ్ఞప్తి

మూంజీగారి అధ్యక్షతన రాయబారము

విచారణచేసెదనని ప్రధానమంత్రి వాగ్దానము

౨౦ మార్చిరోజు, డాక్టరు బి.ఎస్. మూన్జిగారి ఆధిపత్యమున హిందువుల రాయబారము మహారాజాబహాదరుగారిని దర్శించినది. వారు హైదరాబాదు హిందువులకష్టములు, ఇబ్బందులను విచారించెదనని సెలవిచ్చిరి.

ప్రభువుగారిరాక

మ. ఘ. వ. నిజాంప్రభువుగారు ౨౪ మార్చి మంగళవారమునాడును, మేజర్ జనరల్ వాలాషాన్ ప్రిన్సు అజంజా బహదర్‌గారు ౨౨ మార్చినాడును, మహారాజా సర్‌కిషన్ ప్రసాద్ బహదర్‌గారును, సర్ అక్బర్ హైదర్ నవాజుజంగ్ బహదర్ గారు ౨౬ మార్చి బుధవారమునాడును హాయిద్రాబాదుకు విచ్చేయుదురని తెలియుచున్నది.

ప్రభువుగారికి వైస్రాయిగారు దర్శనమొసంగుట

వైస్రాయిగారు నైజాంగారికి ౧౭ మార్చినాడు దర్శనమొసంగిరి. బికనీర్ హౌసుకుపోయి ప్రిన్సెస్ దుర్రెషవర్ దుర్దానా బేగంసాహెబాగారిని చూచిరి.

ఉద్యోగవిషయములు

బాదెహకూమతు మహదూముఅగు గులాంమహమ్మదుసా॥ ఉపకారవేతనముపై విడుదలచేయబడును. వీరిస్థానమున రజస్వీరగు సయ్యదు అలంఖుదాముసా॥ నియమింపబడుచున్నారని తెలియుచున్నది.

జిల్లాపోలీసు శాఖాధ్యక్షులవారి ఆజ్ఞపై బీదరుజిల్లా పోలీసు మొహతెమీంఅగు మంషదుహుసెనిగారు ఉస్మానాబాదుకును, ఉస్మానాబాదుజిల్లా పోలీసు మొహతెమీంఅగు యస్.యన్. రెడ్డిగారు బీదరుకును మార్చబడినారు.

రాకుమారికలకు విందు

౧౬-౩-౩౯ రోజుకొత్తఢిల్లీలోనిఇంపీరియలుహోటలులో హైదరాబాదు, నిలోఫరు రాకుమారికలకు అక్కడి గొప్పగొప్పస్త్రీలు విందొసగిరి.

హైదరాబాదుకోఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి లిమిటెడ్

వారి

మాసొసైటీ ౨నెలలలోనే సహకారసంస్థలనుండి ౨౫౦౦౦రూ.ల హిస్సాలు సంపాదించి ౧సస్పందారుల౪౯ఫ.నుండి కార్య ప్రారంభము గావించబడినది.

ఇదివరకన్నిపో సంబంధించు బీమా చేయించినను మాగౌరవ డైరెక్టర్లు మాసొసైటిలో కనీసము ౫౦౦౦రూ పట్టాలు కొనియున్నారు.

మీరుగూడా ఒకపట్టా కొని సహకారపద్ధతులపై బీమాతో లాభముపొందెదరని మేము ఆశించుచున్నాము.

వివరములకు:- హెడ్డాఫీసు.

ఫతేమైదానము. హైదరాబాద. 4

నెహ్రుగారు మహాత్మునితో ఆలోచించుట

ఇపుడు దేశముయొక్క పరిస్థితియంతయు ఢిల్లీలో గాంధిమహాత్ముడు పనిచేయుచున్న హరిజనాశ్రమము పైపు మీమాచున్నది. జవహర్లాలుగారు తమ భావికర్తవ్యనిర్ణయము గావించుకొనుటకుముందు మహాత్మునితో నాలోచించుచున్నారు. సోషలిస్టులు మంత్రి పదవీస్వీకరణ కూడదనియు, సత్యమూర్తివర్గమువారు, అట్టినిషేధము తొలగించబడవలెననియు వాదులాడుచుండ రెండుపక్షములకు సమన్వయముకలిగించుటకు మొదట జవహర్లాలుగారాలోచించుచున్నట్లు తెలియుచున్నది ఎట్లైనను కాంగ్రెసులో చీలికలు లేకుండ చేయవలెనని పట్టుదల. ఒకవారమురోజులనుండి ఈఅలోచనలు జరుగుచున్నవి.

బజారు ధరలు

దడువైరామన్నగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౧౯—౬—౧౩౪౯ ఫ.

పల్లా 1కి రు. అ. ప.

బన్సీ గోధుమలు		,,	౧౫-౧౪
గోధుమలు జెలాల్య మొ॥		,,	౧౧-౧౩
బియ్యముదొడ్డువి క్రొ॥ మొ॥		,,	౧౨౫-౧౩౫
,, సానకరాంలు క్రొత్తవి,			౧౩౫-౧౪౧
,, డిటో పాతవి		,,	౧౬-౧౮
,,క్రిచిసాంబారులుకొత్తవి		,,	౧౫-౧౫౫
,, రామసాగరాలుకొత్తవి		,,	౧౩-౧౩౧
,, డిటో పా॥		,,	౧౪-౧౪౫
,, పిహోడీలు మొదలు,,			౧౭-౨౫
కందులు	పెద్దవి	,,	౯-౯౫
కందిపప్పు	పెద్దది	,,	౧౩౫-౧౩౧
పచ్చపెసలు		,,	౯-౯౫
పెసరపప్పు		,,	౧౫-౧౫౧
నల్లపెసలు		,,	౮-౭
మినుములు		,,	౭౫-౭౫
మినప పప్పు		,,	౧౪-౧౪౫
ఉలవలు		,,	౬౧-౬౫
జొన్నలు		,,	౭-౯
శిరి సెనగలు		,,	౧౧౫-౧౨
సెనగలు	కొత్తవి	,,	౧౦-౧౦౧
పుప్పు		,,	౧౧౫-౧౨
తవుడు		,,	౩-౪
పత్తిగింజలు		,,	౬౫-౮
అలచందలు		,,	౭౫-౭౧
అనుములు		,,	౬౫-౮
బటానీలు		,,	౭-౭౫
తెల్లనువ్వులు		,,	౨౧-౨౨
బెల్లము		,,	౧౨-౧౨౫
ఎఱ్ఱ చక్కెర		..	౧౩౫-౧౪౫
తెల్ల చక్కెర	కేరంక	..	౧౨-౧౩
మదరాసు చక్కెర	,,	,,	౧౩-౧౩౫
వేరుసెనగ	చిన్నవి	..	౧౬-౧౮
పసుపు		,	౧౨౫-౧౩౫
మిరప కాయలు మొదలు		..	౧౭-౨౩
చింతపండు క్రొ॥ మొ॥		..	౧౭-౨౦
మెంతులు మంచివి 16 సేర్లకు		,,	౧౬-౧౫
అల్లం	12సేర్లకుమొదలు		౨-౧౫౬
సెయ్యి	40 సేర్లకు		౩౯-౪౦
వుల్లిగడ్డ	పల్లా	1కి	౪౧-౪౫
యెల్లిగడ్డ		,,	౫౫-౧౬
వేరుసెనగనూనె	12 సే॥		౩౫-౪
చింతపండు పాతది			౧౭౫-౧౯౫
కుసుములు			౭౧-౭౫౫
గడ్డినువ్వులు			౧౨-౧౨౫
లంకలు			౭౫-౯
లంకపప్పు			౧౦-౧౦౧
లంకపిండి			౧౧౧-౧౧౫
ధనియాలు			౧౫
వోమ			౧౫౦

సహకార ఉత్సవము

౧౬—౬—౧౯౩౬ రోజు ౧౦గంటలకు దీవాన్ బహాదరు అరవముద్దు అయ్యంగారుగారి అధ్యక్షతన పయి ఉత్సవము జయప్రదముగా జరిగినది. ఈసభాధ్యక్షతకు సర్ అక్బరు హైదరీగారు కోరబడియుండిరికాని వారు కార్యాంతరమున ఢిల్లీకేగియుండుట పాఠకులకు విదితమే.

—

శాకపోకలు

—

—నవాబు సుల్తాన్‌ఖాన్ సాహెబు (సదరుమహాసబు) మెదకుదౌరానుండి ౧౬—౬—౧౯౩౬ నాడు నగరము తిరిగివచ్చిరి.

—

పింగిలి కోదండరామారెడ్డిగారు నిర్దోషి

హైకోర్టు న్యాయమూర్తి, నవాబ్ గాజీజంగ్ బహదర్ గారి నిర్ణయము

జనగాము తాలూకా అబ్కారీ ముస్తాజరులగు శ్రీయుత పింగిలి కోదండరామారెడ్డిగారొకరు బుచ్చివీరు అనువాడు కల్లాలిరకం వసూలు చేసి అపహరించుటచే, వారి ఆజ్ఞపైవాడు అక్రమనిర్బంధములో నుంచబడి లాలు అను వానిచేత కట్టెతో కొట్టబడుటచే, ఆ బుచ్చివీరు చనిపోయెను—అని ఏ నేరము కోదండరామారెడ్డిగారిపైనను, లాలూపయినను పోలీసువారిచే మోపబడెనో దానిని విచారించి, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులగు నవాబ్ గాజీజంగ్ బహదర్ గారు తీర్పులో వ్రాసిన ఈ క్రింది వాక్యములు గమనించదగినవి.

"బుచ్చివీరు మరణము న్యూమోనియావలన సంభవించినదని నిర్ధారణ చేయుటలో సమాత్రము సంశయము కాన్పించదు. ఈ అభిప్రాయమునకు విరుద్ధముగా ఎట్టిసాక్ష్యమును చూపించబడలేదు.

"సారాంశమేమనగా.........................

ముల్జిములు నేరస్థులని ఒకనిర్ణయమువరకైనను నిర్ణయించుటకు వీలులేదు. తన హైసియ్యతును ఒక మొఖ్బిరువంటిదానినిగా చేసుకొనిన మన్సిఫ్ మహమ్మదు బురహానుద్దీన్ సాహెబుయొక్క అజాగ్రత ఆకార్యరవాయి అంతటికిని మూలమని తోచుచున్నది. ఇది చాల విచారకరము. కనుక రుజువుకానందున ఈ మొకద్దమాను మేము నంబరునుండి ఖారజు చేయుచు, లాలు, కోదండరామారెడ్డి అను ముల్జిములను వారిపయిన ఆరోపింపబడిన నేరముల విషయములో నిర్దోషులని విడుదల చేయుచున్నాము.

హైదరాబాదు—హైకోర్టు: ౧౧ ఖుర్దాదు:—మొకద్దమ: నం: ౧౨౫ ౧౩౪౪ ఫ. క్రిమినల్ అప్పీలు ఇచ్చినారు.

సర్కారువారి ముద్దయీ

బనామ

కరంతోటాలాలూ వగైరా ముద్దాలాయి

నేరము: కొట్టుట, అక్రమనిర్బంధముష్వైరా.

మొదటినంబరు ముల్జిములాలు మరియు కోదండరామారెడ్డి అనువారలమీద ౨౭౪ దఫా క్రింద, నేరముగల నరహత్యయును, ౨౩౦ దఫా క్రింద, ద్రవ్యము వసూలు చేయుటకై కొట్టుట, ౨౭౯ దఫా క్రింద, నిర్బంధములో నుంచుట అనునట్టి సర్కారువారి శికాయతుప్రకారము నేరములు చేసినట్టి నిందమోపబడినది.

చాలానులో చెప్పబడియున్న దేమనగా:—

౨౦ ఆబాను ౧౩౪౩ ఫ. సుమారు ౧౧ గంటలకు, రెండవముల్జిము కోదండరామారెడ్డియొక్క ఆజ్ఞపైన చనిపోయినవాడగు బుచ్చివీరు అనువాడు అక్రమనిర్బంధములో ఉంచబడెను. మొదటిముల్జిము లాలు అనువాడు చనిపోయినవానిని కట్టెతో దెబ్బలు కొట్టెను. బుచ్చివీరువిషయములో ఈవిధము గా ఎందుకు జరిపిరనగా, అతడు రెండవముల్జిము జనగామ తాలూకా అబ్కారీ ముస్తాజరు అగు కోదండరామారెడ్డివద్ద నౌకరుగానుండెను. అతడు కల్లాలిరకం వసూలుచేసి అపహరించెను. అట్టి దెబ్బలవలన అతడు చనిపోయెను.

ఈ చాలానువల్లగొండ మున్సిఫ్ న్యాయస్థానములో పేషు అయినపిమ్మట, ఆన్యాయాధిపతి సుబూతు తీసికొని, మొదటి ముల్జిములాలుపైన తాజీరాతు సర్కారుఆలీ ౨౩౦ దఫాక్రింద నేరము దెబ్బలుకొట్టుట అను నేరమును, రెండవ ముల్జిము కోదండరామారెడ్డిపైన తాజీరాతు సర్కారుఆలీ ౨౩౦, ౨౭౯ ప్రకారము దెబ్బలుకొట్టుట అను నేరమును స్థాపించి అదాలతు పేషునకు అప్పగించెను.

మేము క్రింద అదాలతువారు పెట్టినఫయిజా రమును యిద్దరుముల్జిములకు వినిపించి, సాక్ష్యమును వ్రాసికొంటిమి. పోలీసుపక్షమున గేరమందిసాక్షులు పేషుచేయబడినారు. వీరిలో రెండవసాక్షి జనగామ. మున్సిఫ్ మహమ్మదు బురహానుద్దీన్ సా॥, మూడవసాక్షి జనగాము తాలూకా కొత్వాల్ నాల్గవసాక్షి జహంగీరు షరీఫ్ అను మాలీపటేలు [నేరము జరిగినదని రిపోర్టు చేసినవాడు.] ఇద్దరు ప్రత్యక్షముగా చూచినాము సాక్షులు: ఆరవసాక్షి అబ్దుల్ కరీం, ఏడవవాడు పెంటయ్య. ఎనిమిదవవాడు మహమ్మదు ఇబ్రాహీం సా॥ వకీలు.

ఈసాక్షుల వాఙ్మూలములు మా అభిప్రాయములో ముఖ్యమైనవి కనుక ప్రతిసాక్షి చెప్పినసంగతులు సంగ్రహముగా వ్రాసి చూపుట మాకు ఉచితముగా తోచుచున్నది. నాల్గవసాక్షి జహంగీర్ షరీఫ్ రిపోర్టుపంపిన పోలీసుపటేలు, అతడు తానుపంపిన రిపోర్టు [ఎక్జిబిటు ౬]ను చూచి గుర్తించి ధృవపరచినాడు. ఇతనిరిపోర్టులో వ్రాసియున్నదేమనగా "బుచ్చివీరు చనిపోయిన సంగతివినిపోయి విచారించగా, తెలిసినదేమనగా, అతనికి జ్వరమువచ్చుచుండెను. జ్వరమువల్ల చనిపోయినాడు" అనియున్నది.

ఈరిపోర్టులో ఏముల్జిము పేరునులేదు. ఈ సాక్షి చెప్పునదేమనగా, రోజ్‌నాంచా రిజష్టరులో ఇట్టిముఖ్యవార్త యితడు వ్రాసికొనలేదు. ఇట్టి ముఖ్యమగుఘటనము రోజ్‌నాంచాలో వ్రాసికొనబడుచున్నది. నౌకరుబు నివసించుగదులు డిపోలో ఉన్నవి: "ద్రవ్యము అపహరించినందువలన కొట్టుటచేత అతడు ఈస్థితిలో నున్నాడు" అని అబ్దుల్ నబి చెప్పుచుండెను. డిపోయెదుట అబ్కారీ ఇన్స్పెక్టరుయిల్లు ఉన్నది. డిపోకును ఠేసాలు నాల్గు ఆయిదువందల గజములదూరమున ఉన్నది. నేను శవమును ఒట్టిప్పి. శరీరముయొక్క స్థితిని చూడలేదు. ఈసాక్షి చెప్పినసంగతులు మొకటిఏమనగా, నేను వ్రాసినరిపోర్టులో ఈ విషయము ఏమి వ్రాయుమని చెప్పెనో అంతే వ్రాసినాను.

ఇక రెండవసాక్షి యగు జనగాము మున్సిఫ్ గారి వాఙ్మూలముయొక్క సారాంశము వ్రాసెదము. అది ఆరంభించకముందే మేము ఒక సంగతి తెల్పుట అవసరమని తలంచుచున్నాము. అదేదన, ఈ మొకద్దమాకు మూలాధారము మున్సిఫ్ సా॥ యొక్క సింసర్కారీ (ఎక్జిబిటు ౧౩) అయియున్నది. ఇది నల్లగొండజిల్లా కొత్వాలి మొహతమిము సా॥ పేరనున్నది. మున్సిఫ్ సా॥ ఈ సింసర్కారీని గుర్తించి ఇట్లు వాఙ్మూలమిచ్చెను. "ఈసింసర్కారీ డాక్టరు సా॥ తో కల్బులో కలిసి మాట్లాడినతరువాత వ్రాయబడినది. అబ్దుల్ నబీజన తామీరాతు అధికారి అబ్దుల్ అజీజ్ సా॥ ఈ సంగతులు నాకు తెలిపెను. డిపో యొకరడు చంపబడినాడని వింటిని. మీరా సంగతి తెలిసికొనలేదు అని అబ్దుల్ నబీ నాతో చెప్పెను. కొట్టినవారెవరో చచ్చినవానిపేరు కాని వారు నాకు చెప్పలేదు. ఎవరైనా కొట్టినందువలన మరణము సంభవించెనా ఏమి" అని నేను డాక్టరును ప్రశ్నించితిని. దానికి డాక్టరు, న్యూమోనియా వ్యాధివలన మరణము సంభవించినది, గోళ్ల నీలవర్ణముగా నుండెను అనిచెప్పెను. దీనికైన దెబ్బలవలన నేగోళ్లు నీలవర్ణములు అయియుండవచ్చునని నేననుకొంటిని." ఈ సాక్షిని సర్కారువకీలు ప్రశ్నించెను. "సింసర్కారిలో ద్రవ్యము అపహరించుట, చచ్చిపోయినవాడు కోదండరామారెడ్డి నౌకరుఅనుట, ముస్తాజరు నౌకరు అతనిని కొట్టినాడు అనే మొదలగు సంగతులు మీరు వివరించినారే అవిమీకెట్లు తెలిసినవి?"

జవాబు: జనగాము వకీలుఅగు మహమ్మదు గౌసుసా॥, తామీరాతు ఉద్యోగియైన ఫలురుద్దీనుసా॥ కల్బులోని ఇతరమెంబర్లు (వారిపేర్లు ఇప్పుడు నాకు జ్ఞాపకము లేవు) అక్కడ ఉండిరి. ఈవిషయమువంటి ప్రసంగముండినందున కరంతోయి ట్టున్నదని వారు నాతో చెప్పిరి. నాకెవరు చెప్పిరో నిశ్చయముగా చెప్పజాలను.

సర్కారు వకీలుయొక్క రెండవప్రశ్న: "స్థానిక డాక్టరును లోబరచుకొను ప్రయత్నము జరిగినది. కాని అతడు లోబడలేదు" అని మీరు సింసర్కారిలో వ్రాసితిరా? మీరు వ్రాసిన ఈసంగతి ఎవరివల్ల తెలిసికొని వ్రాసితిరి?"

జవాబు: "ఈసంగతికూడ పైన నేను చెప్పినవారివల్లనే వదంతిగా వినియుంటిని. ఈవిషయమున నేను డాక్టరుగారిని ఏమియు విచారించియుండలేదు. ఈవార్త కల్బుమెంబర్లవలన విన్నతరువాత, నేను పైన వ్రాయించిన సంభాషణ డాక్టరుగారితో జరిగినది."

సర్కారు వకీలుయొక్క మూడవప్రశ్న: "మీరు సింసర్కారీలో వ్రాసినమాటలు "డాక్టరుగారిని లోబరచుకొనుట," అనుమాని ర్థమేమి?"

జవాబు: కల్బులోవిన్న వదంతియే. పైన నేను వివరముగా చెప్పినసంగతి నేను పాలించసర్కారిలో వ్రాసినాను. నేనువిన్నప్పుడు ఎట్టివిషయము (ఆపలు) తెలుసుకొని వ్రాయలేదు. నేను వారిని అడిగి విన్నదేదో అదివ్రాసినాను. నేను వారు మసా॥ కూడా తెలిపియుంటిని. పోలీసువారు దీనిని దాచియుంచినారని నాకు తెలిసినందున నేను ఉన్నతాధికారులకు తెలియచేసితిని. ఈసంగతి కూడా వదంతియే. నేను స్వంతముగా ఏమియు విచారించలేదు. ఎట్టి నిశ్చయమును చేసికొనలేదు. ఏఫలితమును తెల్పుకొనలేను. ఈవిషయమునుగురించి నేను డాక్టరుగారిని ప్రత్యేకముగా అడిగియుండలేదు. ఇద్దరుముగ్గురు మనుష్యులు నాటకు ఈప్రస్తావనవచ్చినప్పుడు అట్లాగే ఈప్రస్తావన వచ్చియుండెను. గోళ్లు నీలవర్ణము కలిగియుండు విషయములో డాక్టరుసాహెబును విచారించియుంటిని. వారు న్యూమోనియా వ్యాధిలోకూడ గోళ్లు నీలవర్ణము పొందునని చెప్పిరి. తాను అతనికి చికిత్సచేసియుంటినని డాక్టరు చెప్పెను. నాకు ఈ నేరము విషయములో అనుమానమే ఉండినపక్షమున, నాను ప్రైవేటు కనుపడియుండిన నాకేసు తప్పకుండ మొదలుపెట్టియుందును.

మున్సిఫ్ గారి వాఙ్మూలము సంగ్రహముగా వ్రాసినాము. దీనితరువాత మున్సిఫ్ సా॥ యొక్క సింసర్కారీ (ఎక్జి: నం. ౧౩) పదకొండుక్రింద వ్రాయుట సమంజసము.

అనువాదము: నల్లగొండజిల్లా పోలీసు మొహతమిము గారి సన్నిధిలోకి. తారీఖు ౨౧ ఆబాన్ ౧౩౪౩ ఫ. జనగామతాలూకా అబ్కారీ ముస్తాజరుఅయిన పింగిలి కోదండరామారెడ్డికి జంగము కులస్థుడగు బుచ్చివీరుఅనువాడు నౌకరుండినాడు, అముస్తాజరు వానిపైన ద్రవ్యాపహరణనేరమును ఆరోపించెననియు, ముస్తాజరును, ఆయన నౌకరులునుకలిసి అతనినికొట్టు

౧౧ వ పేజీ చూడుడు.

పింగిళి కోదండ రామారెడ్డి గారు నిర్దోషి

హైకోర్టు న్యాయమూర్తి నవాబ్ గాజీజంగ్ బహద్దర్ గారి నిర్ణయము

౯ వ పేజీ తరువాయి.

గా కొట్టినందున అతడు చచ్చెననియు, పోలీసు వారు తెలిసికొండియు ఈవిషయమున శ్రద్ధచేయలేదనియు, అసలుసంగతులను కప్పిపెట్టి పంచనామా చేసిరనియు, పోలీసు మునిసిపల్ అహ్మదుపాషా గారి కేసెల్లప్పుడైన పెట్టిరనియు, [చనిపోయిన]వాని శరీరముపైన మరణమునకుపూర్వము దెబ్బలగుర్తులు ఉండెననియు, స్థానిక డాక్టరు గారిని లోబరచుకొను యత్నము జరిగెను [అసరాత్ డాలేగయే] కాని వారులోబడలేదనియు జనవాడు ముస్లిములలో వదంతి వ్యాపించియున్నది. ముస్లిములపైన పెట్టిఘటనము జరిగినను ఏమిన్యాయము చేయలేదని అందోళనము వ్యాపించియున్నది. ఇట్టివదంతి, మాజిస్ట్రేటుండు ముస్లిముల జనవాడు విషయములో వ్యాపించుట మంచిపనికాదు. కనుక రహస్యముగా [సీక్రెట్] మీకు తెలుపుచున్నాను. దయచేసి పరిశీలన చేయించగలరు. ఇది అత్యంతావసరము.”

ఇక మేము మూడవసాక్షియగు డాక్టరుసాహెబు వాఙ్మూలమును సంగ్రహముగా వ్రాసెదము: “అబ్కారీ ఉద్యోగియొక్క బుచ్చివీరుకు నేను చికిత్సచేసినాను. ౧౮ అబానునకు నాడు అతడు దవాఖానాలో అవుటుపేషంటు [బయటనుండివచ్చి మందుతీసికొనిపోవువాడు]గా ప్రవేశించినాడు. నాఅభిప్రాయములో అతనికిదెబ్బలు న్యూమోనియాన్యాధివచ్చియుండెను. ౧౮, ౧౯, ౨౦ అబానువరకు అతడు చికిత్సపొందుచూ వుండెను. తరువాత అతడు నావద్దకురాలేదు. చంకలలో చేతులువేసి యిద్దరు మనుష్యులు అతనిని నడిపించి తీసుకొనివచ్చుచుండిరి. ఒట్టలువదిలించి అతనిఎదురురొమ్మును, వీపును నేను పరీక్షించితిని. ౨౦ అబాను తరువాత రెండుమూడు దినములతరువాత ఒకవాడు — తారీఖును నిర్ణయించజాలను—మున్సిఫుసాహెబ్ దవాఖానాకు దయచేసి, బుచ్చివీరు అనుపేరుగలరోగి వాఖానాలో ప్రవేశించియున్నాడా? లేడా? అనిఅడిగిరి. నేనురిజస్టరుచూచి వారికి“ప్రవేశించియున్నాడు”అతనికి న్యూమోనియావ్యాధి తగిలియున్నది అనిచూపితిని. అందుపైన మున్సిఫుసాహెబ్ “అతనిశరీరముపైనదెబ్బలగుర్తులు ఏమైనా ఉండెనాయేమి?” అని అడిగిరి. దానికినేను “అతనిశరీరముపైన దెబ్బలగుర్తులు ఏమియునాపరీక్షలో కనుపడలేదనియు, అతనిగోళ్లుమాత్రము నీలవర్ణముగా నుండెననియు చెప్పితిని. మున్సిఫుసాహెబ్‌తో దవాఖానాలో ఒకసారి ఈసంభాషణ జరిగిన మీదట మరల యింటిలోగాని, క్లబ్బులోగాని దఫ్తరములోగాని ఈవిషయమున సంభాషణ జరుగలేదు. గోళ్లు నీలవర్ణమునుపొందుట న్యూమోనియావ్యాధిలో పొట్టఫెయిలుఅగుట [హృదయచలనము ఆగిపోవుట]వలన సంభవించవచ్చును.”

దీనితరువాత, ప్రత్యక్షముగా చూచినాను సాక్షి నంబరు ౬ అగు అబ్దుల్‌కరీం వాఙ్మూలము వచ్చుచున్నది. ఇతడిచ్చినసాక్ష్యము ఏమనగా, మొకటి ముల్కీయు లాలు అనువాడు, చనిపోయినవానిని [బుచ్చివీరును] కర్రలతో కొట్టిరి, అతని ఎడమచేతిలో ఒకకట్టెయుండెను, కుడిచేతియందొక కట్టెయుండెను. రెండవ ముల్కీయు కోదండరామారెడ్డి అరాంకుర్చిమీద కూర్చుండియుండిరి. ద్రవ్యము అపహరించినావనిచెప్పికొట్టిరి. “లాలు తానేకొట్టెనా? లేక ఎవరైనా కొట్టుమని చెప్పిరా?” అని సర్కారువకీలుగారు ప్రశ్నించిరి.

జవాబు: “రూపాయలు చూపించేవరకు కొట్టుండి అని కోదండరామారెడ్డిగారు చెప్పిరి. “ఎంతసేపటివరకు కొట్టుచుండిరి”అని మరియొకప్రశ్న వేయుబడెను.

జవాబు: “పటపటమని కొట్టుచుండిరి. పదియిరువది నిమిషములవరకు కొట్టుచుండిరి.”

ప్రశ్న: “శరీరముయొక్క ఏభాగముపైన దెబ్బలుతగిలినవి?”

జవాబు: “వీపుపైన, చేతులపైన, పక్కలకుపైన” సాక్షి ఇట్లుచెప్పెను. “నేనుదారుయి అంజయ్య తరపున అబ్కారీబాకీ ౨౦౦ రూపాయలు ఇచ్చుచుంటిని. అప్పుడుడిపోలోకి పోయియుంటిని. నేను బుచ్చివీరును కొట్టుచున్నచోటికి ౩,౪ గజములదూరమున నిలుచుండిచూచితిని. ఈదెబ్బలుకొట్టిన ౧౨ దినముల తరువాత అతడు చనిపోయెను. కోదండరామారెడ్డి ఎందుకునిలుచుండిరి.నిలిచినిలిచియుండి చూచిరి. “నన్ను కొట్టకుము”అని జవానులతో చెప్పిరి. “పైకము చెల్లించినాను. రసీదుయిచ్చి నేనుపోతాను”అని నేను చెప్పితిని. అబ్దుల్‌నబి రసీదు వ్రాసి నాకుయిచ్చి పొమ్మనినాతో చెప్పెను. నన్ను బయటకుపంపించి ఫాటకమూసివేసిరి. నేను ఫాటకముబయట పది లేక అయిదు నిమిషములు నిలిచియుండి చప్పుడు వినుచుంటిని. “చస్తిని”, “చస్తిని”అని ధ్వనులు వినవచ్చుచుండెను. పగలు ౧౦, లేక ౧౧ గంటలవేళ అయియుండెను.”

మున్సిఫ్ అదాలతులో (ఇతడు) ఏడువందల రూపాయలు తెచ్చియుంటినని చెప్పెను. ఇక్కడ అరవైరూపాయలుఅని చెప్పుచున్నాడు. మున్సిఫీలో కోదండరామారెడ్డిగారు పక్కన నిలిచియుండిరని చెప్పెను. ఇక్కడ నిలిచినిలిచి చూచిరనియు, కొట్టుమని చెప్పిరనియు చెప్పెను. ఇట్టిభేదమునకు కారణమేమని అడుగగా, “సాక్షి అక్కడకూడా ఇట్లానేచెప్పినాను”అనిజవాబుచెప్పెను.సాక్షిఇట్లు చెప్పెను: “నేను డిపోలోపలికిపోయినప్పుడు ఫాటకు తెరచియుండెను. రసీదు కాగితముయొక్కరంగు ఎర్రగాను నీలముగాను ఉండెను. తెలుగు, ఉర్దూ రెండుభాషలలోను వ్రాసియుండెను. మొహరులో ఎరుపు పసుపు రెండురంగులును ఉండెను.

[అదాలతునోటు: పేషుఅయిన ముసన్నా రసీదులు తెల్లకాగితముపైన ఉన్నవి. నల్లరంగుగల మొహరుపాసపై నున్నది.]

“బుచ్చివీరునదరు ఈసాక్షి పేషులనముజరిగిన మూడవదినమున స్వయముగా తాను వెళ్లి చూచితిననియు, ఎవరిని తనను రానద్దనలేదనియు, బుచ్చివీరును కొట్టినసంగతిని తానుఅమీదుసాహెబ్‌తోగాని, తహసీలుదారుసాహెబ్‌తోగాని మరెవ్వరైన ఇతరులతోగాని చెప్పలేదనియు. తాను మూడవదినము చూచినప్పుడు బుచ్చివీరుండినస్థితినిగూర్చికూడ ఎవరితోను చెప్పలేదనియు, అతడు చనిపోయిన పదిహేను దినముల తరువాత పర్కాలు సాహెబ్ పిలిచిఅడుగగా చెప్పితిననియు సాక్షి చెప్పెను.

[అదాలతునోటు: మున్సిఫ్ అదాలతులో, మూడు నెలలతరువాత పర్కాలుసాహెబ్‌తో చెప్పితినన్నాడు.]

దీనితరువాత ప్రత్యక్షముగా చూచితినను సాక్షి [నం.౧౭] వెంటయ్య వాఙ్మూలము వచ్చుచున్నది. ఇతని వాఙ్మూలము వెంటవెంట, వెనకటి ప్రత్యక్షముగా చూచితినను సాక్షి [నం.౬] చెప్పినమాటలలో [ఈసాక్షిమాటలలోను] కలభేదముచూపుచు సంగ్రహముగా వ్రాయుచున్నాము.

ఇతడనునదేమనగా: బుచ్చివీరును కొట్టుచుండగా నేనుచూచినాను. అతడుడిపోలో ఉద్యోగి. బుచ్చివీరుకు దెబ్బలుతగిలినవాడే నౌకరీ వదిలిపెట్టెను. “బుచ్చివీరు పదవ సాక్షియగు కోటిలింగముసాక్షికి కులస్థుడేయనియు. అతనియొద్దనే ఉంటూ ఉండెననియుకూడ ఈసాక్షి చెప్పుచున్నాడు.

అదాలతునోటు: పదవసాక్షి, కోటిలింగము తన వాఙ్మూలములో, ఈఘటనము జరుగుటకు కొన్ని నెలలకు ముందు కొన్నిదినములు అతడు తనవద్దనుండెననియు, తరువాత ఊరిడిలేదనియు చెప్పెను. ఏడవనంబరు సాక్షియొక్క మాటలవ, అనగా చనిపోయినవాడు, డిపోలో ఉంటూ ఉండలేదనియు. కోటిలింగము వద్దనే ఉంటూఉండెననియు అనుమాటలను బలపరచుటకై ఈ సాక్షి పేషు చేయబడెను. కాని ఇతని వాఙ్మూలమువలన ఏడవసాక్షి మాటలు బలపడలేదు.

ఏడవసాక్షి [ప్రత్యక్షముగా చూచినాను వాడు] చెప్పునదేమనగా “డిపోయొక్క ఫాటకు దెబ్బలు కొట్టుటకు అరగంట ముందే కోదండరామారెడ్డిగారి ఆజ్ఞపైన మూయబడినది.”

అదాలతునోటు: ప్రత్యక్షముగా చూచినాననే మొదటిసాక్షి [నం ౬]పైమాటలకువిరుద్ధముగా, బుచ్చివీరును కొట్టుచున్నప్పుడు ఫాటకు తెరువబడియే యుండెనని చెప్పియున్నాడు.

అరవ [రూయతు] సాక్షి అబ్దుల్‌కరీం తెచ్చినరూపాయలు పొడుగుపాటిసంచిలో రెండుమూర్లో మూడుమూర్లో ఉండెనని ఏడవసాక్షి చెప్పుచున్నాడు. కాని, అరవసాక్షి స్పష్టమైనమాటలలో, అరవై రూపాయలు మాత్రమే తెచ్చియుండినట్లు చెప్పియున్నాడు. ఈ సాక్షి, అబ్దులుకరీమునువాతడే ఏడువందల రూపాయలు తెచ్చితినని మున్సిఫీలో చెప్పినాడు. ఈభేదమునకు కారణము ఈఅదాలతువారు విచారించగా అరవైరూపాయలే తెచ్చియుండినట్లు.యీను చేసినాడు. ఏడవసాక్షి [రూయతు] అప్పుడు ఎండకాలమైనట్లుచెప్పినాడు కాని అరవసాక్షి చలికాలము ఉండెననుచున్నాడు.

అదాలతునోటు: [చాలానును బట్టి ఈఘటనము జరిగినమాసము అబానుఅని తెలియుచున్నది. అది వర్షకాలము అగుచున్నది.]

దీనితరువాత మహమ్మదు ఇబ్రాహింసాహెబ్ వకీలు [నం.౨]యొక్క వాఙ్మూలము సంగ్రహముగా నిట్లున్నది. “బుచ్చివీరుతో మ్మదినూర్లపై చిల్లరద్రవ్యము అపహరించియుండెను. అతడు చనిపోవుటకు పదిపన్నెండు దినములు ముందు కోదండరామారెడ్డిగారు నేను మాట్లాడియుంటిమి. బుచ్చివీరుకూడా అచ్చటఉండెను. వాడు బాగుగాఉండెను. బుచ్చివీరుదెబ్బలుకొట్టినట్లుఏదికాయతుచేయలేదు. అతనిశరీరముపైన ఏగుర్తులునుఉండలేదు. అతడుఆరోగ్యవంతుడుగా తిరుగుచుండెను. నేను డిపోలో అరుపుధ్వనులు వినలేదు నాచుట్టుపట్టువాండ్లు వినినట్లు చెప్పలేదు. నాయింటికి నిడిపోవును రోడ్డునడుమఉన్నది. డిపోలో అరచినను చప్పుడువినరాదు.

ఈముఖ్యసాక్షుల వాఙ్మూలములపైన సంగ్రహముగా వ్రాసియున్నాము. ఇవితప్ప చాలానుపత్రమున పేషుచేసిన సాక్ష్యములోమరేమియులేదు, వీరుకాక ఒకరిద్దరు సంబంధించిన సంగతులు [తాకీయా తెలుతాలుకా]చెప్పినవారుకలరు. పంచులు ఈఘటనముజరిగినస్థలమును గూర్చినారు. శవమునుగురించి పంచనామాలసాక్ష్యము యిచ్చియున్నారు. శవమునుగురించిన పంచనామాల విషయములోకూడ ప్రాముఖ్యము కావలదు. ఏలయనగా, ఈ పంచనామాను బట్టికూడా శవముపైన దెబ్బలగుర్తులు ఏవియుఉన్నట్లు గాడ కనబడదు, శవముయొక్క పంచనామాలో పరీక్షఉండిన ట్టి పోలీసువారి చాలాని సాక్షి, మహమ్మదు ఆఫజలుహుసను అనువాడు పంచనామాసమయమున శవమును అటుఇటుపొర్లించిచూపినాడు. అతనిదప్పుడు పంచనామాపయినసున్నది. పోలీసువారు ఇతనిని పేషుచేయలేదు. ఇతడుసఫాయిలో ముల్జిముల తరపున పేషుచేయబడినాడు, ఇతనిసంబరుమూడు. ఇతని వాఙ్మూలమువలన శవముపయిన దెబ్బల గుర్తులులేక యుండినట్లు తెలియుచున్నది సఫాయిసాక్ష్యములో అబ్దుల్‌నబి అనే సాక్షి పేషుఅయినాడు. అతనినంబరు ౭. ఇతనినిగురించి రూయతుసాక్షి అబ్దుల్‌కరీం నంబరు౬, తన బయానులో, చెప్పునది, అతడు బుచ్చివీరుకు ద్రవ్యము అపహరించినసంగతి చెప్పినట్లును, బుచ్చివీరును దెబ్బలు కొట్టినప్పుడు అతడు ఉండినట్లును. అరవై రూపాయల రసీదు బుచ్చివీరును కొట్టుచున్నప్పుడు రూయతు సాక్షియగు అబ్దుల్‌కరీము తెరాయి అంజయ్యతరఫున డిపోలోకి తీసికొనిపోయినప్పుడు ఈఅబ్దుల్‌కరీము రసీదుయిచ్చియుండినట్లును వక్కాణించియున్నాడు. సాక్షుల ఫెహరిస్తులో ఇతనిపేరు ఉండినప్పటికి ఇంతటి ముఖ్యుడగు సాక్షిని పోలీసువారు పేషుచేయలేదు. ఈసాక్షి ముల్జిముల కలవ సఫాయిలో పేషుచేయబడినాడు, ఇతడు చాలానుకు విరుద్ధముగా ముల్జిములకు అనుకూలముగా సాక్ష్యమిచ్చియున్నాడు. రెండవ ముల్జిము దాఖలుచేసియున్న రసీదుఒకటి వు రియు కక్డీని ఈసాక్షి సరిపోల్చి ధృవపరచియున్నాడు. రూయతు సాక్షులలో మొదటివాడగు అబ్దుల్‌కరీం ఈఘటనసమయములో పైకముతీసికొని డిపోలోకి పోయినట్లును, తెరాయి అంజయ్య పక్షమున దకముతీసికొనిపోయినట్లును చెప్పియున్నాడు ఎవరితరఫున పైకము తీసికొని పోతినని ఈసాక్షి చెప్పియున్నాడో అట్టి తెరాయిఅంజయ్య సఫాయిలో సాక్షిగా పేషుచేయబడినాడు. అతనినంబరు ౫. ఇతడు, అబ్దులకరీంద్వారా డిపోకు తాను పయికముపంపినసంగతియే అబద్ధమనుచున్నాడు. ఈఘటనము జరిగినట్లు పోలీసువారు చెప్పుచున్న తారీఖులలో, తెరాయి అంజయ్యతరపునఏదైనపయికమువచ్చినట్లు ఖాతాలోగాని, ఇందిరాజాకాని ముల్జిములు దాఖలుచేసిన రసీదులలోగాని కక్డీలోకాని,కానిపించదు. సఫాయి సాక్షినంబరు ౨ కూడా చాలాని సాక్షియే. అతనిని పోలీసువారు పేషు చేయలేదు. ముల్జిములు పేషుచేసినారు. పన్నెండవసాక్షి, మహమ్మదు యాసీను, తన బయానులో, సోమిరెడ్డి అనువతడు డిపోద్వారమువద్ద నిలుచుండగా అతనిని తానువిచారించినమీదట చనిపోయినవానిని గురించినసంగతులు తెలిసినవని చెప్పియుండెను. కాని సోమిరెడ్డి నిరాకరించుచున్నాడు. ఈ పరస్పర విరుద్ధములగు విషయములను పోలీసువారలయొక్క రిపోర్టుతోను, అతనిబయానుతోను కలిపి ఆలోచించగా ఇతనిరిపోర్టుకు ఈమొకద్దమాలో ఎట్టి ప్రాముఖ్యమును లేదనియు, దీనిలో ముల్జిము పేరు గాని, ఆరోపింపబడిన నేరము సంగతిగాని లేదనియు తెలియుచున్నది, తనరిపోర్టు సరియైనది కాదనియు, మునతజిముసాహెబ్ చెప్పినప్రకారము వ్రాసితిననియు చెప్పినసంగతియే అతనిబయాను లెక్కలోకి తీసికొనదగినది కాదని స్పష్టపరచుచున్నది. దీనితరువాత డాక్టరుసాహెబ్ బయానుపయిన దృష్టి ఉంచిచూచినచో, నిపుణుడగు ఆయనచెప్పినప్రకారము, బుచ్చివీరు మరణము న్యూమోనియావలన సంభవించినదని నిర్ధారణచేయుటలో ఏమాత్రము సంశయము కానిపించదు. ఈఅభిప్రాయమునకు విరుద్ధముగా ఎట్టిసాక్ష్యమును చూపించబడలేదు. దీనికి విరుద్ధముగా ఎట్టిసాధనములునులేవు. రూయతుసాక్షులగు యిద్దరి వాఙ్మూలములును ఏమాత్రము నమ్మదగియుండలేదు. సఫాయి సాక్ష్యమువలనకూడా వారి బయానులు అబద్ధమని రుజువైనది. ఈయిద్దరి వాఙ్మూలములలో నున్న పరస్పర విరుద్ధవిషయములు వీరి బయానులు నమ్మదగనివని స్పష్టపరచుచున్నవి. సారాంశమేమనగా, ఇప్పుడున్న రూయదాదును బట్టి ముల్జిములు నేరస్థులని ఒక నిమిషమువరకైనను నిర్ణయించుటకు వీలులేదు. తన హైసియ్యతును ఒక్క మొఖ్యరవంటిదానినిగా చేసికొనిన మున్సిఫు మహమ్మదు బురహానుద్దీనుసాహెబ్‌యొక్క అజాగరత ఈ కాగ్రవాయి అంతటికిని మూలమని తోచుచున్నది. ఇది చాల విచారకరము. కనుక రిజుల్యుశను నడుపున ఈమొకద్దమాను మేము నకరాయసుండి ఖారజు చేయుచు, లాలు, కోదండరామారెడ్డి అను ముల్జిములను వారిపయిన ఆరోపింపబడిననేరముల విషయములో నిర్దోషులని విడుదల చేయుచున్నాము.

(సం.) గాజీజంగ్ బహాదర్

హైకోర్టు న్యాయమూర్తి.